Registered No : APTEL/25/A0818
ఇది కద నిజం
సామాన్యుని సమస్యలపై నిత్యం పోరాడే ఆయుధంగా.. జాతీయ తెలుగు దిన పత్రిక
మీ ప్రాంతంలో జరుగుతన్న అవినీతిని బయటపెట్టాలని ఉందా..
నిజాన్ని నిర్భయంగా చెప్పాలని ఉందా..
సంచలన కథనాలకు కేరాఫ్‌గా నిలిచిన ఇది కద నిజం
విలేఖరులు కావలెను
తెలంగాణ రాష్ట్రంలో సంచలనంగా దూసుకెళ్తున్న
ఇది కద నిజం తెలుగు దినపత్రికలో పనిచేయుటకు
తెలంగాణ రాష్ట్రంలోని జిల్లాలు, నియోజకవర్గాల
వారిగా విలేఖరులు కావలెను..
6300490170-9848983329
Www.edikadanijam.com
Edikadanijam@gmail.com
No Monthly Targets
* terms and conditions apply

Registered No : APTEL/25/A0818

# ఇది కద నిజం

సామాన్యుని సమస్యలపై నిత్యం పోరాడే ఆయుధంగా.. జాతీయ తెలుగు దిన పత్రిక

Registered No : APTEL/25/A0818
ఇది కద నిజం
సామాన్యుని సమస్యలపై నిత్యం పోరాడే ఆయుధంగా.. జాతీయ తెలుగు దిన పత్రిక
మీ ప్రాంతంలో జరుగుతన్న అవినీతిని బయటపెట్టాలని ఉందా..
నిజాన్ని నిర్భయంగా చెప్పాలని ఉందా..
సంచలన కథనాలకు కేరాఫ్‌గా నిలిచిన ఇది కద నిజం
విలేఖరులు కావలెను
తెలంగాణ రాష్ట్రంలో సంచలనంగా దూసుకెళ్తున్న
ఇది కద నిజం తెలుగు దినపత్రికలో పనిచేయుటకు
తెలంగాణ రాష్ట్రంలోని జిల్లాలు, నియోజకవర్గాల
వారిగా విలేఖరులు కావలెను..
6300490170-9848983329
Www.edikadanijam.com
Edikadanijam@gmail.com
No Monthly Targets
* terms and conditions apply

సోమవారం 02-02-2026 | పేజీలు : 4 | వెల : 2/- | సంపుటి :1 | సంచిక : 237 | www.edikadanijam.com | ఎడిటర్ : బాలరాజ్ గౌడ్

## కానిస్టేబుల్ సౌమ్య కుటుంబానికి రూ.కోటి ఎక్స్‌గ్రేషియా.. ఇంట్లో ఒకరికి ప్రభుత్వ ఉద్యోగం


2 లో

న్యూస్ డెస్క్, 01 ఫిబ్రవరి (ఇది కద నిజం): విధి నిర్వహణలో అసాధారణ తెగువ ప్రదర్శించి అసువులు బాసిన ఎక్సైజ్ కానిస్టేబుల్ సౌమ్య కుటుంబానికి ప్రభుత్వం అన్ని విధాలుగా అండగా ఉంటుందని ఎక్సైజ్ శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు అన్నారు. ఆదివారం సికింద్రాబాద్‌లోని గాంధీ ఆసుపత్రిలో సౌమ్య భౌతికకాయానికి మంత్రి జూపల్లి కృష్ణారావు నివాళు లర్పించారు. అనంతరం సౌమ్య కుటుంబ సభ్యులను పరామర్శించారు. సౌమ్య లేని లోటు భర్తీ చేయలేనిదని, ప్రభుత్వం అన్ని విధాలుగా అండగా ఉంటుందని వారికి భరోసా ఇచ్చారు.

రూ.కోటి ఎక్స్‌గ్రేషియా..అనంతరం మీడియాతో మాట్లాడుతూ.. సౌమ్య కుటుంబానికి రూ.కోటి ఎక్స్‌గ్రేషియా ఇస్తామని, సౌమ్య తమ్ముడికి ప్రభుత్వ ఉద్యోగం కల్పిస్తామని, సౌమ్య సర్వీస్ కాలం అంటే రిటైర్మెంట్ వయసు వరకూ వేతనం చెల్లిస్తామని ప్రకటించారు. విధి నిర్వహణలో ఆమె చూపిన తెగువ, నిబద్ధత స్ఫూర్తిదాయకమని కొనియాడారు. ఎక్సైజ్ శాఖ ఉద్యోగులు ఒక్కరోజు వేతనాన్ని సౌమ్య కుంటుంబ సభ్యులకు ఇవ్వాలని నిర్ణయం తీసుకొని, తమ సహచరిని కుటుంబానికి అండగా నిలవడం అభినందనీయం అని అన్నారు.

## ఎవరినీ వదలం.. కేసులు వేస్తాం

### టీడీపీ నేతలకు సజ్జల స్ట్రాంగ్ వార్నింగ్


2 లో

న్యూస్ డెస్క్, 01 ఫిబ్రవరి (ఇది కద నిజం): ఏపీ సీఎం చంద్రబాబు పై అసభ్యకర వ్యాఖ్యలు చేసిన నేపథ్యంలో శనివారం మాజీ మంత్రి అంబటి రాంబాబు ఇంటిపై దాడి జరిగిన విషయం తెలిసిందే. అయితే సీఎంపై అసభ్యకర వ్యాఖ్యలు చేయడంతో పోలీసులు అంబటిని అదుపులోకి తీసుకుని గుంటూరు జిల్లా నల్లపాడు పోలీస్ స్టేషన్ కు తరలించారు.

అంబటిపై హత్యాయత్నం జరిగింది...

దీంతో అంబటికి వైసీపీ నేతలు సంఘీభావం తెలిపారు. అంబటి రాంబాబు ఫ్యామిలీని వైసీపీ నేతలు సజ్జల, విడుదల రజినీతో పాటు పలువురు నేతలు పరామర్శించారు. ఈ సందర్భంగా సజ్జల రామకృష్ణారెడ్డి మాట్లాడుతూ అంబటి ఇంటిపై ఐదు గంటల పాటు దాడి జరిగిందని ఆరోపించారు. జరిగిన ఘటనను అందరూ చూశారన్నారు. అంబటి అరెస్ట్ తర్వాత సైతం దాడి జరిగిందని తెలిపారు. అధికారం ఇస్తే కూటమి నాయకులు ఇలానే చేస్తారా అని ప్రశ్నించారు. ప్రత్యర్థులనే కాదు ప్రజలను కూడా వేధిస్తున్నారని మండిపడ్డారు. శనివారం అంబటి ఇంటి దగ్గర జరిగిన ఘటనకు మూలకారణం ఏంటి అని ప్రశ్నించారు. తిరుమల లడ్డూలో కల్తీ జరిగిందని చంద్రబాబునే ఆరోపించారని, కానీ అది అబ్ధమని దేశంలోని ప్రముఖ ల్యాబ్‌లు తేల్చాయన్నారు.

## కాంగ్రెస్‌కు రాజీనామా చేస్తూ నవజ్యోత్ కౌర్ సిద్ధూ సంచలన ప్రకటన


2 లో

న్యూస్ డెస్క్, 01 ఫిబ్రవరి (ఇది కద నిజం): పంజాబ్ రాజకీయాల్లో పెను సంచలనం చోటుచేసుకుంది. మాజీ ఎమ్మెల్యే డాక్టర్ నవజ్యోత్ కౌర్ సిద్ధూ కాంగ్రెస్ పార్టీ ప్రాథమిక సభ్యత్వానికి రాజీనామా చేస్తున్నట్లు ప్రకటించారు. ఈ సందర్భంగా పంజాబ్ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు అమరీందర్ సింగ్ రాజా వారింగ్‌ను లక్ష్యంగా చేసుకుని (ట్విట్టర్) వేదికగా విరుచుకుపడ్డారు. రాజా వారింగ్‌ను "అత్యంత భయంకరమైన, అసమర్థుడైన, అవినీతిపరుడైన" అధ్యక్షుడిగా ఆమె అభివర్ణించారు. గత ఏడాది డిసెంబర్‌లో "ముఖ్యమంత్రి పదవి కోసం రూ. 500 కోట్ల సూట్‌కేసు అవసరం" అనే వివాదాస్పద వ్యాఖ్యల నేపథ్యంలో పార్టీ నుంచి సస్పెన్షన్‌కు గురైన ఆమె, ఇప్పుడు ఏకంగా రాజీనామా నిర్ణయం తీసుకోవడం చర్చనీయాంశంగా మారింది.


రాజా వారింగ్ తన స్వార్థ ప్రయోజనాల కోసం పార్టీని ఆమ్ ఆద్మీ పార్టీ కి అమ్ముకున్నారని నవజ్యోత్ కౌర్ తీవ్ర ఆరోపణలు చేశారు. జైలు శిక్ష నుంచి తప్పించుకోవడానికి ఆయన పంజాబ్ ముఖ్యమంత్రితో లోపాయికారీ ఒప్పందం చేసుకున్నారని, ఆ క్రమంలోనే కాంగ్రెస్‌ను నాశనం చేస్తున్నారని మండిపడ్డారు. తనను నవజ్యోత్ సింగ్ సిద్ధూను రాజకీయంగా దెబ్బతీయడానికి వారింగ్ కుట్రలు చేస్తున్నారని, గత ఎన్నికల్లో సిద్ధూ ఓటమికి సహకరించిన నేతలకు పార్టీలో పెద్ద పదవులను కట్టబెట్టి ప్రోత్సహిస్తున్నారని ఆమె ధ్వజమెత్తారు. పార్టీలో సమర్థులైన నాయకులకు చోటు లేదని, అందుకే తాను ఈ నిర్ణయం తీసుకున్నట్లు ఆమె స్పష్టం చేశారు.

## సీఎం రేవంత్ రెడ్డికి అరుదైన గౌరవం..

### భారత్ నుంచి ఒక్కరే


2 లో

న్యూస్ డెస్క్, 01 ఫిబ్రవరి (ఇది కద నిజం): ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి అరుదైన గౌరవం లభించింది. హార్వర్డ్ కెన్నెడీ స్కూల్ నిర్వహించే తొలి ఏఐ సదస్సుకు చీఫ్ గెస్ట్‌గా హాజరై ప్రసంగించాలని రేవంత్‌రెడ్డికి ఆహ్వానం అందింది. ఈ సదస్సుకు భారత్ నుంచి ఆయనకొక్కరికే ఆహ్వానం అందడం విశేషం. మరోవైపు అమెరికా పర్యటనలో భాగంగా హార్వర్డ్ యూనివర్సిటీలో తన చివరి రోజున సీఎం రేవంత్‌రెడ్డి వివిధ అంతర్జాతీయ సంస్థల ప్రతినిధులతో పాటు యూనివర్సిటీలోని పలు పాఠశాలల విద్యార్థులు, ఎంఐటీ, కొలంబియా వంటి ప్రముఖ విశ్వవిద్యాలయాల క్యాంపస్‌లకు చెందిన విద్యార్థులు, పూర్వవిద్యార్థులతో సమావేశం అయ్యారు.



# బడ్జెట్ తర్వాత సామాన్యులకు ఊరట

## ధరల మార్పుల ఎఫెక్ట్

- ➩దిగుమతి సుంకాల తగ్గింపు ప్రభావం.. చవక కానున్న వస్తువులు
- ➩మెడికల్ రంగానికి శుభవార్త.. డ్రగ్స్, మెడిసిన్స్ ధరల తగ్గింపు
- ➩టెక్నాలజీ వస్తువులు చవక.. స్మార్ట్‌ఫోన్లు, ఈవీ బ్యాటరీలపై లాభం
- ➩విమాన రంగానికి ఊరట.. ఎయిర్‌క్రాఫ్ట్ పార్ట్స్ ధరల తగ్గింపు
- ➩గ్రీన్ ఎనర్జీకి బూస్ట్.. సోలార్, లిథియం ఉత్పత్తులకు లాభం
- ➩లగ్జరీ, హానికర వస్తువులపై భారం.. ధరల పెరుగుదల
- ➩టాక్స్ మార్పుల ప్రభావం.. పెట్టుబడులు, ట్రేడింగ్‌పై కొత్త భారాలు

మిగతాది 2 లో

న్యూస్ డెస్క్, 01 ఫిబ్రవరి (ఇది కద నిజం)

కేంద్ర ప్రభుత్వం ఆదివారం రోజు వార్షిక బడ్జెట్ ప్రవేశపెట్టిన సంగతి తెలిసిందే. ఈసారి ఇన్‌కంటాక్స్ గురించి పెద్దగా ఎలాంటి ప్రకటనలు లేవు. దీంతో మధ్యతరగతి వర్గం, టాక్స్ పేయర్లు, వేతన జీవులు ఒక రకంగా నిరాశ చెందారని చెప్పొచ్చు. టాక్స్ రేట్లు ఇంకా తగ్గుతాయని చూస్తే నిరాశే ఎదురైంది. అయితే ఇదే సమయంలో సామాన్యులు, మధ్యతరగతి వర్గం.. మరో అంశంపై దృష్టి సారిస్తుంటుంది. ప్రభుత్వం వేటిపై దిగుమతి సుంకాల్ని తగ్గిస్తుందని చూస్తుంటారు. అంటే దిగుమతి సుంకాల్ని తగ్గిస్తే వాటి ధరలు దిగొస్తాయని చెప్పొచ్చు. గతంలో 2024 బడ్జెట్‌లో బంగారం, వెండిపై కస్టమ్స్ డ్యూటీ తగ్గించగా.. వెంటనే బంగారం, వెండి ధరలు దిగొచ్చాయి. ఇప్పుడు కూడా దిగుమతి సుంకాలకు సంబంధించి కొన్ని ప్రకటనలు చేశారు. దీంతో ధరలు తగ్గేవి ఏంటో చూద్దాం.

### శంషాబాద్ ఎయిర్‌పోర్ట్‌లో భారీగా గంజాయి స్వాధీనం


2 లో

### భారీ విస్ఫోటనం.. ఆక్సిజన్ సిలిండర్ పేలి ఇద్దరు మృతి


2 లో


### అమెరికాతో యుద్ధం.. ఇరాన్ కీలక వ్యాఖ్యలు


2 లో

### ఏపీలో అమానవీయ ఘటన.. బాలికపై తండ్రి, మేనమామ అత్యాచారం


2 లో

### ఒక్కసారిగా మారిన వాతావరణం.. భారీ వడగళ్ల వాన బీభత్సం


2 లో

### అంబటి రాంబాబుకు మరో షాక్..ఏకంగా 3 కేసులు


2 లో

### సమస్యలు చక్కదిద్దే ప్రయత్నం ఒక్కటి కూడా లేదు -ఖర్గే విమర్శలు


2 లో

### ఒంగోలు ఐఐఐటీలో కొనసాగుతున్న విద్యార్థుల ఆందోళన



2 లో

న్యూస్ డెస్క్, 01 ఫిబ్రవరి (ఇది కద నిజం): ఒంగోలు ఐఐఐటీ క్యాంపస్‌ను కనిగిరికి తరలించాలన్న ప్రభుత్వ ప్రతిపాదనపై విద్యార్థులు తీవ్ర స్థాయిలో ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. గత కొద్ది రోజులుగా తరగతులను బహిష్కరించి, శాంతియుత మార్గంలో విద్యార్థులు తమ నిరసనను వ్యక్తం చేస్తున్నారు.శనివారం నాటికి తమ పోరాటాన్ని మరింత ఉధృతం చేశారు.

### చిల్లర కష్టాలకు చెక్.. అందుబాటులోకి రానున్న హైబ్రిడ్ ఏటీఎంలు!



2 లో

న్యూస్ డెస్క్, 01 ఫిబ్రవరి (ఇది కద నిజం): దేశవ్యాప్తంగా సామాన్యుల చిల్లర కష్టాలను తీర్చేందుకు కేంద్ర ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకున్నట్లు తెలుస్తుంది. త్వరలోనే దేశవ్యాప్తంగా 'హైబ్రిడ్ ఏటీఎంలను ప్రవేశ పెట్టేందుకు కసరత్తు ప్రారంభం అయింది. ఈ వినూత్న యంత్రాల ద్వారా రూ.500 వంటి పెద్ద నోట్లను డిపాజిట్ చేసి, వాటికి బదులుగా రూ.10, రూ.20, రూ.50 నోట్లతో పాటు నాణేలను కూడా పొందవచ్చు.

Registered No : APTEL/25/A0818
ఇది కద నిజం



# సీఎం రేవంత్ రెడ్డికి అరుదైన గౌరవం.. భారత్ నుంచి ఒక్కరే

న్యూస్ డెస్క్, 01 ఫిబ్రవరి (ఇది కద నిజం): ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి అరుదైన గౌరవం లభించింది. హార్వర్డ్ కెన్నెడీ స్కూల్ నిర్వహించే తొలి ఏఐ సదస్సుకు చీఫ్ గెస్ట్‌గా హాజరై ప్రసంగించాలని రేవంత్‌రెడ్డికి ఆహ్వానం అందింది. ఈ సదస్సుకు భారత్ నుంచి ఆయనకొక్కరికే ఆహ్వానం అందడం విశేషం. మరోవైపు అమెరికా పర్యటనలో భాగంగా హార్వర్డ్ యూనివర్సిటీలో తన చివరి రోజున సీఎం రేవంత్‌రెడ్డి వివిధ అంతర్జాతీయ సంస్థల ప్రతినిధులతో పాటు యూనివర్సిటీలోని పలు పాఠశాలల విద్యార్థులు, ఎంఐటీ, కొలంబియా వంటి ప్రముఖ విశ్వవిద్యాలయాల క్యాంపస్‌లకు చెందిన విద్యార్థులు, పూర్వవిద్యార్థులతో సమావేశం అయ్యారు. ఈ సందర్భంగా నాయకత్వం, విజయాల సాధన, ఆర్థికాభివృద్ధి, అభివృద్ధి నమూనాలు, స్థిరత్వం, పర్యావరణ పరిరక్షణ, రైతు సంక్షేమం, మహిళలు–యువత సాధికారత వంటి అంశాలపై విస్తృతంగా చర్చించారు.

సోమవారం తెల్లవారుజామున సీఎం రేవంత్ రెడ్డి తెలంగాణకు రానున్నారు. సోమవారం హైదరాబాద్‌లో సీపీఐ ఆధ్వర్యంలో జరిగే తెలంగాణ అమరవీరుల సంస్మరణ కార్యక్రమానికి హాజరుకానున్న ఆయన.. అదేరోజున వీలునుబట్టి మంత్రులు, పార్టీ ముఖ్యనేతలతో సమావేశం అవుతారని తెలుస్తోంది. మున్సిపల్ ఎన్నికల గురించి చర్చిస్తారని సమాచారం.

# కేసీఆర్ ఏమైనా దైవాంశసంభూతుడా?.. బీఆర్ఎస్ నిరసనలపై ఆది శ్రీనివాస్ ఫైర్

న్యూస్ డెస్క్, 01 ఫిబ్రవరి (ఇది కద నిజం): ఫోన్ ట్యాపింగ్ కేసులో మాజీ సీఎం కేసీఆర్?ను సిట్ అధికారులు విచారణకు పిలిచిన నేపథ్యంలో బీఆర్ఎస్ నిరసనలకు పిలుపునివ్వడంపై ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ మండిపడ్డారు. కేసీఆర్ ను విచారణకు పిలిస్తే బీఆర్ఎస్ నాయకులు గగ్గోలు పెడుతున్నారని, ఎందుకు కేసీఆర్?ను పిలవొద్దని ప్రశ్నించారు. కేసీఆర్ ఏమైనా దైవాంశసంభూతుడా? మానవాతీతుడా? మహాత్ముడా? అని నిలదీశారు. తప్పు చేస్తే ఎంతటి వారైనా చట్టం ముందు నిలబడాల్సిందేనని, శిబుసొరేన్, జయలలిత, లాలూ ప్రసాద్ యాదవ్, యడియూరప్ప లాంటి వారు జైళ్లకు వెళ్లడం బీఆర్ఎస్ కు కనిపించలేదా అని ప్రశ్నించారు.

ఇప్పుడు సన్నాయి నొక్కులా?:

అమరవీరుల త్యాగాల ఫలితం త్యాగాల ఫలితంగా వచ్చిన తెలంగాణను నీచపనులతో భ్రష్టు పట్టించి రాష్ట్రాన్ని సర్వనాశనం చేసినందుకు కేసీఆర్ క్షమాపణలు చెప్పాలని డిమాండ్ చేశారు. దుర్మార్గపు పనులు చేసిన ముఠాకు నాయక్నుడ కేసీఆర్ అని ఆయనను విచారణకు పిలిస్తే హడావుడి చేస్తారా? ప్రభుత్వాలు ట్యాపింగ్ చేయడం సహజమని ఇప్పుడు సన్నాయి నొక్కులు నొక్కుతున్నారని దుయ్యబట్టారు. ప్రజాప్రతినిధులు, ప్రతిపక్ష నాయకులు, జర్నలిస్టులు, జడ్జీల ఫోన్లు ట్యాప్ చేశారన్నారు. గత ప్రభుత్వ హయాంలో ఫోన్ ట్యాపింగ్ జరుగుతోందంటే మాపైనే విమర్శలు చేశారని కానీ ఇప్పుడు కల్వకుంట్ల కవితనే స్వయంగా ఫోన్ ట్యాపింగ్ జరిగిందని చెబుతున్నారన్నారు.

తెలంగాణ ఆత్మగౌరవంతో మీకేం సబంధం?:

బీఆర్ఎస్ హయంలో అనేక అక్రమాలు జరిగాయని వాటిపైన విచారణలు జరుగుతున్నాయని చెప్పారు. కేసీఆర్ ను టచ్ చేస్తే తెలంగాణ ఆత్మగౌరవాన్ని టచ్ చేసినట్లేనని మాట్లాడుతున్నారు. తెలంగాణ అంటే అమరవీరుల త్యాగాల ఫలితం అని తెలంగాణ ఆత్మగౌరవం అంటూ మీరెందుకు ముడిపెట్టుకుంటున్నారని దుయ్యబట్టారు. మీ పార్టీ పేరు నుంచే తెలంగాణను తీసేసినప్పుడే తెలంగాణతో మీకు పేగు బంధం తెగిపోయిందని విమర్శించారు. తెలంగాణకు మీరు చేసిందేమి లేదని పదేళ్లు పాలించి ఈ రాష్ట్రాన్ని అప్పుల కుప్పగా మార్చారన్నారు. చట్టం ముందు అందరూ సమానమేనని విచారణ జరిపి వివరాలు రాబట్టాల్సిందేనన్నారు.


## ఒంగోలు ఐఐఐటీలో కొనసాగుతున్న విద్యార్థుల ఆందోళన

మొదటి పేజీ తరువాయి

ఆదివారం కూడా క్యాంపస్ వెలుపల బైఠాయించిన విద్యార్థులు "కనిగిరి వద్దు – ఒంగోలే ముద్దు" అంటూ నినాదాలతో హోరెత్తించారు. ఒంగోలులో ఇప్పటికే 50 ఎకరాల ప్రభుత్వ భూమి అందుబాటులో ఉందని, నూజివీడు వంటి ప్రతిష్టాత్మక క్యాంపస్ కంటే ఇది 10 ఎకరాలు అదనమని వారు ఈ సందర్భంగా గుర్తు చేస్తున్నారు.

అన్ని వసతులు ఉన్న నగర ప్రాంతాన్ని వదిలి, మారుమూల ప్రాంతానికి తరలించడం వల్ల తమ విద్యాభ్యాసం, భవిష్యత్తు అవకాశాలు దెబ్బతింటాయని విద్యార్థులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. సొంత భవనం లేక ఇప్పటికే అద్దె ప్రాంగణాల్లో ఇబ్బందులు పడుతున్నామని పేర్కొంటున్నారు. ఇప్పుడు ఏకంగా నగరాన్నే మార్చడం సరికాదని వారు వాదిస్తున్నారు. కూటమి ప్రభుత్వం తక్షణమే జోక్యం చేసుకుని కనిగిరికి ఒంగోలు ఐఐఐటీ తరలింపు ప్రతిపాదనను విరమించుకోవాలని కోరుతున్నారు. ఒంగోలులోనే శాశ్వత భవన నిర్మాణ పనులు ప్రారంభించాలని విద్యార్థి సంఘాల నేతలు డిమాండ్ చేస్తున్నారు. విద్యార్థుల ఆందోళనకు తల్లిదండ్రులు, స్థానిక ప్రజల నుంచి కూడా పెద్ద ఎత్తున మద్దతు లభిస్తోంది. ప్రభుత్వం స్పందించే వరకు ఈ పోరాటం ఆపే ప్రసక్తి లేదని విద్యార్థులు స్పష్టం చేశారు.

# శంషాబాద్ ఎయిర్‌పోర్ట్‌లో భారీగా గంజాయి స్వాధీనం



న్యూస్ డెస్క్, 01 ఫిబ్రవరి (ఇది కద నిజం): కౌలాలంపూర్ నుంచి హైదరాబాద్‌కు వచ్చిన ఓ ప్రయాణికుడి వద్ద 3.5 కిలోల గంజాయిని శంషాబాద్ అంతర్జాతీయ విమానాశ్రయంలో అధికారులు స్వాధీనం చేసుకున్నారు. ఎయిర్‌పోర్ట్ ఇంటెలిజెన్స్ యూనిట్ అధికారులు శనివారం అర్ధరాత్రి సుమారు 12.30 గంటల సమయంలో వీఎ–198 విమానంలో వచ్చిన ఓ భారతీయ ప్రయాణికుడిని అనుమానంతో అదుపులోకి తీసుకున్నారు. గుజరాత్ రాష్ట్రానికి చెందిన బారియా హేమాంగ్‌కుమార్ మంగాభాయ్ అనే ప్రయాణికుడి చెక్–ఇన్ లగేజీని పరిశీలించగా, అందులో సుమారు 3.5 కిలోల హైడ్రోపోనిక్ గంజాయి ఉన్నట్లు గుర్తించారు. అధికారులు వెంటనే గంజాయిని స్వాధీనం చేసుకుని, నిందితుడిని అదుపులోకి తీసుకున్నారు. నిందితుడిని ఆదివారం మేజిస్ట్రేట్ ఎదుట హాజరుపర్చనున్నట్లు అధికారులు తెలిపారు. కాగా, శుక్రవారం కూడా విమానాశ్రయంలో భారీ మొత్తంలో గంజాయిని అధికారులు స్వాధీనం చేసుకున్న విషయం తెలిసిందే.

## భారీ విస్ఫోటనం.. ఆక్సిజన్ సిలిండర్ పేలి ఇద్దరు మృతి

న్యూస్ డెస్క్, 01 ఫిబ్రవరి (ఇది కద నిజం): ఇండస్ట్రియల్ ఏరియాలో ఆక్సిజన్ సిలిండర్ పేలి ఇద్దరు వ్యక్తులు స్పాట్ లోనే ప్రాణాలు కోల్పోయారు. ఈ షాకింగ్ ఘటన శనివారం అర్ధరాత్రి రాజస్థాన్ రాజధాని జైపూర్‌లోని విశ్వకర్మ ఇండస్ట్రియల్ ఏరియా లో జరిగింది. ఒక ఆక్సిజన్ బాటిలింగ్ ప్లాంట్‌లో సిలిండర్లు నింపుతున్న సమయంలో ఒక్కసారిగా భారీ పేలుడు సంభవించింది. ఈ దుర్ఘటనలో ఫ్యాక్టరీ మేనేజర్ వినోద్ గుప్తా (45)తో పాటు మున్నా రాయ్ అనే కార్మికుడు అక్కడికక్కడే ప్రాణాలు కోల్పోయారు. మరో కార్మికుడు తీవ్రంగా గాయపడటంతో వెంటనే చికిత్స నిమిత్తం ఆస్పత్రికి తరలించారు. పేలుడు తీవ్రతకు ఫ్యాక్టరీ రేకుల షెడ్డు గాలిలోకి ఎగిరి పోవడమే కాకుండా, పక్కనే ఉన్న గోడ పూర్తిగా కూలిపోయింది.

ఈ విస్ఫోటనం ధాటికి కొన్ని కిలోమీటర్ల మేర భూమి కంపించినట్లు అనిపించిందని, సమీపంలోని ఇళ్ల కిటికీ అద్దాలు పగిలిపోవడంతో స్థానికులు భయాందోళనకు గురయ్యారు. సమాచారం అందుకున్న పోలీసులు, అగ్నిమాపక, సివిల్ డిఫెన్స్ బృందాలు వెంటనే ఘటనా స్థలానికి చేరుకుని సహాయక చర్యలు చేపట్టాయి. ఫోరెన్సిక్ సైన్స్ ల్యాబ్ బృందాలు పేలుడుకు గల కారణాలపై నమూనాలను సేకరించాయి. ఫ్యాక్టరీలో సరైన భద్రతా ప్రమాణాలు పాటించలేదని ప్రాథమికంగా భావిస్తున్న పోలీసులు, యాజమాన్యంపై కేసు నమోదు చేసి పూర్తిస్థాయి విచారణ జరుపుతున్నారు.

## అమెరికాతో యుద్ధం.. ఇరాన్ కీలక వ్యాఖ్యలు

న్యూస్ డెస్క్, 01 ఫిబ్రవరి (ఇది కద నిజం): అమెరికా ఇరాన్ మధ్య ఉద్రిక్త వాతావరణం నేపథ్యంలో ఇరాన్ అధ్యక్షుడు మసౌద్ పెజెష్కియాన్ కీలక వ్యాఖ్యలు చేశారు. టెహ్రాన్ ఆర్థిక ఇబ్బందులను ఉపయోగించుకుని ఇజ్రాయెల్, అమెరికా, యూరప్ నాయకులు అశాంతిని రేకెత్తిస్తున్నారని అన్నారు. అమెరికాతో తాము యుద్ధం కోరుకోవడంలేదని స్పష్టం చేశారు. ఇరాన్ ప్రజలను రెచ్చగొట్టి దేశాన్ని ముక్కలు చేయడానికి ప్రయత్నించారని, ఇప్పటికీ ప్రయత్నిస్తున్నారని అన్నారు.

ఇరాన్ లో జరిగిన నిరసణలు సామాజిక నిరసనలు మాత్రమే కావని అందరికీ తెలుసని వ్యాఖ్యానించారు. అమెరికాతో యుద్ధం కోరుకోవడంలేదని ఇరాన్ కు గానీ, అమెరికాకు గానీ సంఘర్షణలు ప్రయోజనకరం కాదని చెప్పారు. ఇదిలా ఉంటే ఇటీవల ట్రంప్ మాట్లాడుతూ.. ఇరాన్ తమతో చర్చలకు వచ్చిందని అన్నారు. ఏదైనా ఒప్పందం జరుగుతుందో లేదో చూడాలని.. మొత్తంగా ఏదో జరుగుతుందని వ్యాఖ్యానించారు. దీంతో ఇరు దేశాల మధ్యల పరిస్థితి సాధారణ స్థితికి వచ్చే అవకాశాలు ఉన్నాయని విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు.

# ఏపీలో అమానవీయ ఘటన.. బాలికపై తండ్రి, మేనమామ అత్యాచారం

న్యూస్ డెస్క్, 01 ఫిబ్రవరి (ఇది కద నిజం): ఏపీలో అమానవీయ ఘటన చోటు చేసుకుంది. మైనర్ బాలికపై కన్నతండ్రి, మేనమామ అత్యాచారానికి పాల్పడ్డారు. దీంతో ఆ బాలిక గర్భం దాల్చగా విషయం ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. వివరాల్లోకి వెళితే.. కదిరి నియోజకవర్గంలోని ఓ గ్రామంలో ఈ ఘటన చోటు చేసుకుంది. ఓ ప్రభుత్వ పాఠశాలలో 8వ తరగతి చదువుతున్న బాలిక అనారోగ్యంతో బాధపడుతుండగా ఉపాధ్యాయురాలికి అనుమానం వచ్చింది. బాలికను ఆస్పత్రికి తీసుకువెళ్లి చికిత్స చేయించగా ప్రెగ్నెన్సీ విషయం బయటపడింది. టీచర్ బాలికను ప్రశ్నించడంతో సెలవులకు ఇంటికి వెళ్లిన సమయంలో తండ్రి, మేనమామ తనపై లైంగిక దాడికి పాల్పడినట్టు చెప్పింది. స్థానికంగా కలకలం రేపిన ఈ ఘటనపై జిల్లా అధికారి విచారణ జరిపినట్టు సమాచారం.

# కాంగ్రెస్‌కు రాజీనామా చేస్తూ నవజ్యోత్ కౌర్ సిద్ధూ సంచలన ప్రకటన



న్యూస్ డెస్క్, 01 ఫిబ్రవరి (ఇది కద నిజం): పంజాబ్ రాజకీయాల్లో పెను సంచలనం చోటుచేసుకుంది. మాజీ ఎమ్మెల్యే డాక్టర్ నవజ్యోత్ కౌర్ సిద్ధూ కాంగ్రెస్ పార్టీ ప్రాథమిక సభ్యత్వానికి రాజీనామా చేస్తున్నట్లు ప్రకటించారు. ఈ సందర్భంగా పంజాబ్ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు అమరీందర్ సింగ్ రాజా వారింగ్‌ను లక్ష్యంగా చేసుకుని (ట్విట్టర్) వేదికగా విరుచుకుపడ్డారు. రాజా వారింగ్‌ను "అత్యంత భయంకరమైన, అసమర్థుడైన, అవినీతిపరుడైన" అధ్యక్షుడిగా ఆమె అభివర్ణించారు. గత ఏడాది డిసెంబర్‌లో "ముఖ్యమంత్రి పదవి కోసం రూ. 500 కోట్ల సూట్‌కేసు అవసరం" అనే వివాదాస్పద వ్యాఖ్యల నేపథ్యంలో పార్టీ నుంచి సస్పెన్షన్‌కు గురైన ఆమె, ఇప్పుడు ఏకంగా రాజీనామా నిర్ణయం తీసుకోవడం చర్చనీయాంశంగా మారింది.

రాజా వారింగ్ తన స్వార్థ ప్రయోజనాల కోసం పార్టీని ఆమ్ ఆద్మీ పార్టీ కి అమ్ముకున్నారని నవజ్యోత్ కౌర్ తీవ్ర ఆరోపణలు చేశారు. జైలు శిక్ష నుంచి తప్పించుకోవడానికి ఆయన పంజాబ్ ముఖ్యమంత్రితో లోపాయికారీ ఒప్పందం చేసుకున్నారని, ఆ క్రమంలోనే కాంగ్రెస్‌ను నాశనం చేస్తున్నారని మండిపడ్డారు. తనను నవజ్యోత్ సింగ్ సిద్ధూను రాజకీయంగా దెబ్బతీయడానికి వారింగ్ కుట్రలు చేస్తున్నారని, గత ఎన్నికల్లో సిద్ధూ ఓటమికి సహకరించిన నేతలకు పార్టీలో పెద్ద పదవులను కట్టబెట్టి ప్రోత్సహిస్తున్నారని ఆమె ధ్వజమెత్తారు. పార్టీలో సమర్థులైన నాయకులకు చోటు లేదని, అందుకే తాను ఈ నిర్ణయం తీసుకున్నట్లు ఆమె స్పష్టం చేశారు.

ప్రధాని నరేంద్ర మోడీ పంజాబ్ పర్యటనకు ముందే ఆమె రాజీనామా చేయడం, మోడీ పాలనను, ఆయన హయాంలోని పారదర్శకతను ప్రశంసించడం రాజకీయ వర్గాల్లో ఆసక్తిని రేపుతోంది. "మన దేశాధినేత రాష్ట్రానికి ఏదైనా ఇవ్వడానికి వస్తున్నప్పుడు, రాజకీయ దొంగలంతా ఏకమై అడ్డుకుంటున్నారు" అంటూ ప్రతిపక్షాలపై ఆమె మండిపడ్డారు. మోడీని ప్రేమపూర్వకంగా ఆహ్వానించాలని పంజాబ్ ప్రజలను కోరుతూనే, మరోవైపు రాజా వారింగ్ కేవలం 'సోషల్ మీడియా రీల్స్' చేసుకుంటూ నవ్వుల పాలవుతున్నారని ఎద్దేవా చేశారు. ఈ పరిణామాలు సిద్ధూ దంపతులు తిరిగి తమ పాత పార్టీ అయిన బీజేపీలోకి వెళ్లే అవకాశాలను సూచిస్తున్నాయని విశ్లేషకులు భావిస్తున్నారు.

# ఒక్కసారిగా మారిన వాతావరణం.. భారీ వడగళ్ల వాన బీభత్సం

న్యూస్ డెస్క్, 01 ఫిబ్రవరి (ఇది కద నిజం): హర్యానాలోని కర్నాల్ జిల్లాలో ఆదివారం తెల్లవారుజామున వాతావరణం ఒక్కసారిగా మారిపోయింది. అప్పటి వరకు అంతా బాగానే ఉన్నప్పటికీ.. సడెన్‌గా ఉరుములు, మెరుపులతో కూడిన భారీ వడగళ్ల వాన కురిసింది. ఈ అకాల వర్షం కారణంగా జనజీవనం పూర్తిగా స్తంభించి పోవడమే కాకుండా, వీధులన్నీ తెల్లటి వడగళ్లతో నిండిపోయి కశ్మీర్‌ను తలపించాయి. ఈ హఠాత్తు పరిణామంతో ఉష్ణోగ్రతలు ఒక్కసారిగా పడిపోవడంతో ప్రజలు చలితో వణికిపోతున్నారు.

ఈ అకాల వర్షం, వడగళ్లు కర్నాల్ పరిసర ప్రాంతాల్లోని పంటలపై తీవ్ర ప్రభావాన్ని చూపాయి. ముఖ్యంగా చేతికొచ్చే దశలో ఉన్న గోధుమ, ఆవాలు, శీతాకాలపు కూరగాయల పంటలు వడగళ్ల దెబ్బకు నేలకొరిగి భారీగా దెబ్బతిన్నాయి. దీంతో రైతులు తీవ్ర ఆర్థిక నష్టాన్ని చవిచూస్తున్నారు. ప్రభుత్వం వెంటనే స్పందించి పంట నష్టాన్ని అంచనా వేయడానికి 'గిర్దావరి' నిర్వహించి, నష్టపరిహారం అందించాలని అన్నదాతలు కోరుతున్నారు.

# చిల్లర కష్టాలకు చెక్.. అందుబాటులోకి రానున్న హైబ్రిడ్ ఏటీఎంలు!

మొదటి పేజీ తరువాయి




ప్రస్తుతం సాధారణ ఏటీఎంలలో ఎక్కువగా రూ.500, 200, 100 నోట్లే అందుబాటులో ఉండటం తో సమస్యలు తలెత్తుతున్నాయి. ఈ సమస్యను పరిష్కరించడమే లక్ష్యంగా భారత ప్రభుత్వం ఈ నిర్ణయం తీసుకుంది. ఇప్పటికే ముంబై వంటి నగరాల్లో వీటిని పైలట్ ప్రాజెక్టు కింద పరీక్షిస్తుండగా, త్వరలోనే రద్దీగా ఉండే నగర ప్రాంతాలన్నింటిలోనూ వీటిని అందుబాటులోకి తీసుకురానున్నారు.

ఈ ప్రాజెక్టును మరింత సమర్థవంతంగా అమలు చేసేందుకు గాను, చిన్న కరెన్సీ నోట్ల ముద్రణను భారీగా పెంచాలని కేంద్రం త్వరలో ఆర్బీఐ ని కోరనుంది. మార్కెట్‌లో చిన్న నోట్ల కొరత లేకుండా చూడటం ద్వారా రోజువారీ చిన్న చిన్న లావాదేవీలను సులభతరం చేయడమే దీని ప్రధాన ఉద్దేశం గా తెలుస్తుంది.. డిజిటల్ చెల్లింపులు అందుబాటులో ఉన్నప్పటికీ, గ్రామీణ, పట్టణ ప్రాంతాల్లో చిల్లర నగదుకు ఉన్న డిమాండ్‌ను దృష్టిలో ఉంచుకుని ఈ హైబ్రిడ్ ఏటీఎంల నెట్‌వర్క్‌ను విస్తరించాలని భారత ప్రభుత్వం యోచిస్తోంది.

## అంబటి రాంబాబుకు మరో షాక్..ఏకంగా 3 కేసులు

న్యూస్ డెస్క్, 01 ఫిబ్రవరి (ఇది కద నిజం): అర్ధరాత్రి అంబటి రాంబాబు ఇంటి వద్ద హైడ్రామా చోటు చేసుకుంది. గుంటూరులోని ఆయన నివాసం వద్ద అంబటి రాంబాబును అదుపులోకి తీసుకున్నారు పోలీసులు. సీఎం చంద్రబాబుపై అనుచిత వ్యాఖ్యలు చేసినందుకు గాను అంబటిని అరెస్ట్ చేశారు. అరెస్ట్ సమయంలో అంబటి రాంబాబుపై దాడికి టీడీపీ నేతలు యత్నం చేశారు. ఇక మాజీ మంత్రి అంబటి రాంబాబును అరెస్ట్ చేసిన తర్వాత టీడీపీ శ్రేణులు మరింత రెచ్చిపోయారు. మాజీ మంత్రి అంబటి రాంబాబు ఇంటి వద్ద కార్లను తగలబెట్టారు.

అంబటిపై మూడు కేసులు

అరెస్ట్ అయిన అంబటి రాంబాబుకు మరో షాక్ తగిలింది. అతనిపై మూడు కేసులు పోలీసులు నమోదు చేశారట. చంద్రబాబుపై అనుచిత వ్యాఖ్యలు, పోలీసుల పట్ల దురుసుగా ప్రవర్తించినందుకు గాను అంబటి రాంబాబుపై మూడు కేసులు నమోదు అయ్యాయి. నిన్న గుంటూరులో జరిగిన ఘటనపై పిల్లి మాణిక్యరావు ఫిర్యాదు నేపథ్యంలో నల్లపాడు పోలీస్ స్టేషన్ లో కేసు నమోదయింది. అలాగే రోడ్డుపై కారు పార్కు చేయొద్దన్నందుకు దురుసుగా ప్రవర్తించారని ఎస్ఐ రామకృష్ణ ఫిర్యాదు నేపథ్యంలో మరో కేసు కూడా నమోదు అయింది. అటు చంద్రబాబు నాయుడును ఉద్దేశించి వివాదాస్పద వ్యాఖ్యలు చేశారని పల్నాడులో మరో టీడీపీ నేత ఫిర్యాదు చేశారు. ఇలా మొత్తం మూడు కేసులు అంబటి రాంబాబుపై నమోదు అయ్యాయి.

## సమస్యలు చక్కదిద్దే ప్రయత్నం ఒక్కటి కూడా లేదు: ఖర్గే విమర్శలు

న్యూస్ డెస్క్, 01 ఫిబ్రవరి (ఇది కద నిజం): కేంద్రంలోని ఎన్డీఏ కూటమి ప్రభుత్వంపై కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లిఖార్జున్ ఖర్గే తీవ్ర విమర్శలు చేశారు. ఈ మేరకు సోషల్ మీడియా వేదికగా పోస్టు పెట్టారు. ప్రధాని నరేంద్ర మోడీ పాలనలో దేశ ఆర్థిక వ్యవస్థ దారి తప్పిందని విమర్శించారు. యూపీఏ హయాంలో 7.5%గా ఉన్నఉత్పాదకత వృద్ధి ఇప్పుడు 3.5%కి పతనమైందని మండిపడ్డారు. డాలర్‌తో పోలిస్తే రూపాయి విలువ 92కి దిగజారిందని గుర్తుచేశారు. పెరుగుతున్న ఆర్థిక గందరగోళంపై కేంద్రానికి పట్టింపు లేదని తీవ్ర వ్యాఖ్యలు చేశారు. సమస్యలు చక్కదిద్దే దిశగా ఒక్క గట్టి ప్రయత్నం కూడా లేదని మల్లికార్జున ఖర్గే సీరియస్ అయ్యారు. కేంద్ర బడ్జెట్ ఫ్రీ ఫాల్‌లో ఉన్న ఆర్థిక సూచికలకు నిజమైన పరిష్కారాలు అందిస్తుందా అని ఆయన ప్రశ్నించారు. గడిచిన 12 ఏళ్లుగా బీజేపీనే అధికారంలో ఉందని, ఇకపై లెగసీ సాకుతో తప్పించుకోలేదని ఖర్గే అన్నారు. ఎన్డీయే సర్కారే ఆర్థిక వ్యవస్థను సంక్షోభంలోకి నెట్టిందని, యూపీఏ పాలనలో తయారీ రంగం వృద్ధి 7.4% ఉండగా, ఎన్డీఏ పాలనలో 3.54%కి పడిపోయిందని ఆయన పేర్కొన్నారు.

# కానిస్టేబుల్ సౌమ్య కుటుంబానికి రూ.కోటి ఎక్స్‌గ్రేషియా.. ఇంట్లో ఒకరికి ప్రభుత్వ ఉద్యోగం

మొదటి పేజీ తరువాయి

నేరస్థులకు హెచ్చరిక..ఎక్సైజ్ శాఖ అధికారులు, సిబ్బంది భద్రత ప్రభుత్వ కర్తవ్యమని, భవిష్యత్‌లో ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా పకడ్బందీ చర్యలు తీసుకుంటామని చెప్పారు. ఎక్సైజ్ శాఖ ఉద్యోగుల జోలికి వచ్చే దుండగుల వెన్ను వణికించేలా అత్యంత కఠినంగా వ్యవహరిస్తామని స్పష్టం చేశారు. ఎక్సైజ్ శాఖ అధికారులకు ఆయుధాలు ఇచ్చే నిర్ణయం తమ ప్రభుత్వ పరిశీలనలో ఉందని, త్వరలోనే నిర్ణయం తీసుకుంటామని తెలిపారు. గంజాయి వంటి మాదకద్రవ్యాల ముఠాల పట్ల మరింత కఠినంగా వ్యవహరిస్తామని హెచ్చరించారు. ఎక్సైజ్ శాఖ అధికారులతో కలిసి రెండు నిముషాల మౌనం పాటించి, ఘన నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో ఎక్సైజ్ శాఖ అదనపు కమిషనర్ ఖురేషి, ఎక్సైజ్ శాఖ అధికారుల సంఘం ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

# బడ్జెట్ తర్వాత సామాన్యులకు ఊరట.. ధరల మార్పుల ఎఫెక్ట్

మొదటి పేజీ తరువాయి




ఈసారి క్యాన్సర్ రోగులు ఉపయోగించే .. 17 రకాల ఔషధాలపై దిగుమతి సుంకం తగ్గించగా.. వీటి ధరలు తగ్గనున్నాయి. పౌర విమానాల విడిభాగాలపైనా పన్ను తగ్గించగా.. వీటి ధరలు దిగిరానున్నాయి. ఈవీ బ్యాటరీలు సహా స్మార్ట్ ఫోన్ దిగుమతులపైనా సుంకం తగ్గించగా.. వీటి రేట్లు దిగిరానున్నాయి. సోలార్ గ్లాస్ తయారీ వస్తువులపై బేసిక్ కస్టమ్స్ డ్యూటీ మినహాయింపు కల్పించింది. షూ అప్పర్ ఎగుమతుల కోసం.. దీనికి అవసరమైన మెటీరియల్ దిగుమతులపై డ్యూటీ ఫ్రీ చేశారు. క్యాపిటల్ గూడ్స్, క్రిటికల్ మినరల్స్‌పైనా బేసిక్ కస్టమ్స్ డ్యూటీ తొలగించారు.

వీటికి అదనంగా.. విదేశీ చదువులు, వైద్యంపై టీడీఎస్ 5 శాతం నుంచి 2 శాతానికి తగ్గించారు. విదేశీ టూర్ ప్యాకేజీలపైనా మూలం వద్ద పన్ను వసూలు– టీసీఎస్ టాక్స్ తగ్గించగా.. ఇది కూడా చవకగా మారనుంది. ఇదే సమయంలో పొగాకు సహా విదేశీ మద్యం వంటి వాటి ధరలు పెరగనున్నాయి.

ధరలు తగ్గేవి ఇవే: క్యాన్సర్ డ్రగ్స్ ,డయాబెటిస్ మెడికేషన్స్ ,లెదర్ ప్రొడక్ట్స్ (తోలు ఉత్పత్తులు– ఫుట్‌వేర్ వంటివి) ,స్మార్ట్ ఫోన్స్ ,సీఫుడ్ ,ఈవీ బ్యాటరీలు ,స్పోర్ట్స్ ఎక్విప్‌మెంట్ ,సోలార్ ప్యానెల్స్ ,మైక్రోవేవ్ ఓవెన్స్ ,లిథియం బ్యాటరీ కాంపోనెంట్స్, ఎయిర్‌క్రాఫ్ట్ పార్ట్స్

ధరలు పెరిగేవి: లగ్జరీ వాచ్‌లు, విదేశీ మద్యం ఆల్కహాల్, పొగాకు ఉత్పత్తులు, సిగరెట్, పాన్ మసాలా

వీటిపై ఫిబ్రవరి 1 ఇటీవల 40 శాతానికి పెంచిన జీఎస్టీ, సెస్ అమల్లోకి వచ్చిన సంగతి తెలిసిందే. ఈ క్రమంలోనే ఇవి ఖరీదైనవిగా మారనున్నాయి.

స్టాక్ ఆప్షన్స్, ఫ్యూచర్స్ ఆప్షన్ ట్రేడింగ్‌కు సంబంధించి.. సెక్యూరిటీస్ ట్రాన్సాక్షన్ టాక్స్ 0.02 శాతం నుంచి 0.05 శాతానికి పెరిగింది. ఇన్‌కం టాక్స్ వివరాల్ని తప్పుగా వెల్లడిస్తే.. చెల్లించాల్సిన పన్నుపై 100 శాతం జరిమానా పడుతుంది.

వెల్లడించని చరాస్థులపై జరిమానా పడుతుంది. బ్రూవింగ్, వెండింగ్ మెషీన్లు, కాఫీ రోస్టింగ్ వంటివి ఖరీదైనవిగా మారతాయి. కొన్ని రకాల ఎరువులపై దిగుమతి సుంకాలు తొలగించగా.. వీటి ధరలు పెరగొచ్చు.

# ఎవరినీ వదలం.. కేసులు వేస్తాం: టీడీపీ నేతలకు సజ్జల స్ట్రాంగ్ వార్నింగ్

న్యూస్ డెస్క్, 01 ఫిబ్రవరి (ఇది కద నిజం): ఏపీ సీఎం చంద్రబాబు పై అసభ్యకర వ్యాఖ్యలు చేసిన నేపథ్యంలో శనివారం మాజీ మంత్రి అంబటి రాంబాబు ఇంటిపై దాడి జరిగిన విషయం తెలిసిందే. అయితే సీఎంపై అసభ్యకర వ్యాఖ్యలు చేయడంతో పోలీసులు అంబటిని అదుపులోకి తీసుకుని గుంటూరు జిల్లా నల్లపాడు పోలీస్ స్టేషన్ కు తరలించారు. ప్రస్తుతం అంబటి రాంబాబును ఈ పీఎస్ నుంచి తరలించేందుకు పోలీసులు ఏర్పాట్లు చేశారు.

అంబటిపై హత్యాయత్నం జరిగింది...

దీంతో అంబటికి వైసీపీ నేతలు సంఘీభావం తెలిపారు. అంబటి రాంబాబు ఫ్యామిలీని వైసీపీ నేతలు సజ్జల, విడుదల రజినీతో పాటు పలువురు నేతలు పరామర్శించారు. ఈ సందర్భంగా సజ్జల రామకృష్ణారెడ్డి మాట్లాడుతూ అంబటి ఇంటిపై ఐదు గంటల పాటు దాడి జరిగిందని ఆరోపించారు. జరిగిన ఘటనను అందరూ చూశారన్నారు. అంబటి అరెస్ట్ తర్వాత సైతం దాడి జరిగిందని తెలిపారు. అధికారం ఇస్తే కూటమి నాయకులు ఇలానే చేస్తారా అని ప్రశ్నించారు. ప్రత్యర్థులనే కాదు ప్రజలను కూడా వేధిస్తున్నారని మండిపడ్డారు. శనివారం అంబటి ఇంటి దగ్గర జరిగిన ఘటనకు మూలకారణం ఏంటి అని ప్రశ్నించారు. తిరుమల లడ్డూలో కల్తీ జరిగిందని చంద్రబాబునే ఆరోపించారని, కానీ అది అబ్ధమని దేశంలోని ప్రముఖ ల్యాబ్‌లు తేల్చాయన్నారు. దీనిపై చంద్రబాబు ఇప్పటివరకూ మాట్లాడలేదని చెప్పారు. లడ్డూ కల్తీ నిజం అంటూ రాష్ట్రంలో వివిధ ప్రాంతాల్లో బ్యానర్లు పెట్టారన్నారు. పోలీసుల సమక్షంలోనే అంబటిపై దాడి జరిగిందని ఆరోపణలు చేశారు. దాడికి ముందు తమ ఫోన్లకు పోలీసులు రిప్లై ఇవ్వలేదన్నారు. అంబటిపై హత్యాయత్నం జరిగిందని చెప్పారు. ఎవర్నీ వదలమని, అందరిపైనా కేసులు వేస్తామని సజ్జల హెచ్చరించారు.

# ఎల్లకొండలో వైభవంగా గిరి ప్రదక్షిణ

**● భక్తులతో పులకించిన పార్వతీ పరమేశ్వర క్షేత్రం**



ఇది కద నిజం,ఎల్లకొండ: నవాబుపేట్ మండలంలోని ఎల్లకొండ గ్రామంలో స్వయంభువుగా వెలసిన పార్వతీ పరమేశ్వరుల పుణ్యక్షేత్రం భక్తుల శివనామ స్మరణతో మారుమోగింది. రెండవ పౌర్ణమిని పురస్కరించుకొని గిరి ప్రదక్షిణ కార్యక్రమాన్ని అత్యంత భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ఈ ఆధ్యాత్మిక కార్యక్రమంలో ఎల్లకొండ గ్రామంతో పాటు చుట్టుపక్కల గ్రామాల నుంచి పెద్ద సంఖ్యలో భక్తులు తరలివచ్చి, స్వామివారి అనుగ్రహం కోసం కొండ చుట్టూ ప్రదక్షిణలు చేశారు. ఆదివారం ఉదయం 7 గంటల 45 నిమిషాలకు ప్రారంభమైన ఈ గిరి ప్రదక్షిణ, సుమారు గంటన్నర పాటు కొనసాగి 8 గంటల 50 నిమిషాలకు విజయవంతంగా ముగిసింది. భక్తులందరూ "ఓం నమః శివాయ" అనే పంచాక్షరీ మంత్రంతో కొండను చుట్టివచ్చారు. ఈ సందర్భంగా ఆలయ చైర్మన్ భరత్ రెడ్డి మాట్లాడుతూ సాక్షాత్తు పార్వతీ పరమేశ్వరులు కొలువై ఉన్న ఈ కొండను భక్తితో చుట్టి రావడం వల్ల సకల పాపాలు నశించి మోక్షం సిద్ధిస్తుందని తెలిపారు. గిరి ప్రదక్షిణ చేసే సమయంలో భక్తులు పాటించాల్సిన నియమాలను ఆయన వివరించారు. ప్రదక్షిణ ఎప్పుడూ ఎడమవైపు నుంచే చేయాలని, ముఖ్యంగా పౌర్ణమి రోజుల్లో చేయడం వల్ల అత్యంత ఫలప్రదం లభిస్తుందని పేర్కొన్నారు. పాదరక్షలు లేకుండా, నిస్వార్థ భక్తితో చేసే ఈ ప్రదక్షిణ వల్ల మానసిక ప్రశాంతత లభించడమే కాకుండా, కర్మ బంధాల నుండి విముక్తి, దీర్ఘకాలిక వ్యాధుల నుండి ఉపశమనం లభిస్తుందని ఆయన వెల్లడించారు. ఈ కార్యక్రమంలో ఆలయ చైర్మన్‌తో పాటు మహేష్ స్వామి, పూర్ణచందర్ స్వామి, భక్తులు పాల్గొని గిరి ప్రదక్షిణను దిగ్విజయం చేశారు.

## ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డిని కలిసిన 32వ వార్డు కాంగ్రెస్ నాయకులు







ఇది కద నిజం,భువనగిరి: యాదాద్రి భువనగిరి జిల్లా కేంద్రంలోని తారకరామ్ నగర్ 32వ వార్డుకు చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకులు ఆదివారం భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి ని మర్యాదపూర్వకంగా కలిశారు. వార్డు అభివృద్ధి మరియు స్థానిక రాజకీయ అంశాలపై చర్చించేందుకు ఈ భేటీ జరిగింది. ఎమ్మెల్యేను కలిసిన వారిలో కాంగ్రెస్ పార్టీ బలపరిచిన నాయకురాలు భుషపాక అండాలు మరియు ఆత్మీయ నాయకుడు బుషపాక కొండల్ తదితరులు ఉన్నారు. ఈ సందర్భంగా వార్డులోని సమస్యలను ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లడంతో పాటు, పార్టీ బలోపేతానికి తాము చేస్తున్న కృషిని వివరించారు. దీనిపై ఎమ్మెల్యే సానుకూలంగా స్పందిస్తూ, ప్రజా సమస్యల పరిష్కారంలో ఎల్లప్పుడూ ముందుంటామని హామీ ఇచ్చారు. తమ అభిమాన నాయకుడు అనిల్ కుమార్ రెడ్డిని కలవడం పట్ల కార్యకర్తలు హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో వార్డుకు చెందిన పలువురు కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు, మున్సిపల్ నాయకులు పాల్గొన్నారు.

## యాదగిరిగుట్టలో ఎగిరిన నల్లజెండాలు

**● కేసీఆర్‌కు నోటీసులపై గొంగిడి మహేందర్ రెడ్డి ఆగ్రహం**



ఇది కద నిజం,యాదగిరిగుట్ట: తెలంగాణ తొలి ముఖ్యమంత్రి, బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ పై కాంగ్రెస్ ప్రభుత్వం రాజకీయ కక్షసాధింపు చర్యలకు పాల్పడుతోందని ఆరోపిస్తూ యాదాద్రి భువనగిరి జిల్లా యాదగిరిగుట్టలో బీఆర్ఎస్ శ్రేణులు భారీ నిరసన చేపట్టాయి. ఫోన్ ట్యాపింగ్ పేరిట కేసీఆర్ కి సిట్ నోటీసులు ఇవ్వడాన్ని తీవ్రంగా వ్యతిరేకిస్తూ, మాజీ డీసీసీబీ చైర్మన్ మరియు టెస్కాబ్ మాజీ వైస్ చైర్మన్ గొంగిడి మహేందర్ రెడ్డి నాయకత్వంలో వందలాది మంది నాయకులు, కార్యకర్తలు పట్టణంలో భారీ ర్యాలీ నిర్వహించారు. చేతుల్లో నల్లజెండాలు ధరించి, ప్రభుత్వ వైఖరికి వ్యతిరేకంగా నినాదాలు చేస్తూ యాదగిరిగుట్ట పురవీధుల్లో నిరసన ప్రదర్శన చేపట్టారు. అనంతరం స్థానిక గాంధీ విగ్రహం వద్ద బైఠాయించి నిరసన తెలిపారు. ఈ సందర్భంగా గొంగిడి మహేందర్ రెడ్డి మాట్లాడుతూ.. తెలంగాణ జాతిపితగా కోట్లాది మంది గుండెల్లో ఉన్న కేసీఆర్ పై అసత్య ఆరోపణలు చేస్తూ, నోటీసులతో వేధించడం అత్యంత దుర్మార్గమని మండిపడ్డారు. ప్రజా సమస్యలను గాలికొదిలేసిన కాంగ్రెస్ సర్కార్, కేవలం ప్రతిపక్షాన్ని అణగదొక్కడమే లక్ష్యంగా విచారణల పేరుతో కాలయాపన చేస్తోందని ఆయన విమర్శించారు. గాంధేయ మార్గంలో నిరసన తెలుపుతూ, ప్రభుత్వ అప్రజాస్వామిక విధానాలను ఎండగట్టారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గంలోని ముఖ్య నాయకులు, అనుబంధ సంఘాల ప్రతినిధులు మరియు భారీ సంఖ్యలో గులాబీ శ్రేణులు పాల్గొని కేసీఆర్ కి తమ సంఘీభావాన్ని ప్రకటించారు.

# కేసీఆర్ కి సిట్ నోటీసులు రాజకీయ కక్షసాధింపే

**● మాజీ ఎమ్మెల్యే గొంగిడి సునీత మహేందర్ రెడ్డి**



ఇది కద నిజం,ఆలేరు: తెలంగాణ జాతిపిత, బిఆర్ఎస్ అధినేత, మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ కి సిట్ విచారణ పేరుతో అక్రమంగా నోటీసులు ఇవ్వడాన్ని నిరసిస్తూ యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు పట్టణంలో బిఆర్ఎస్ శ్రేణులు భారీ నిరసన చేపట్టారు. మాజీ ప్రభుత్వ విప్, ఆలేరు మాజీ ఎమ్మెల్యే, బిఆర్ఎస్ నియోజకవర్గ ఇంచార్జ్ శ్రీమతి గొంగిడి సునీత మహేందర్ రెడ్డి నాయకత్వంలో ఈ కార్యక్రమం జరిగింది. నల్లజెండాలు ధరించి, కాంగ్రెస్ ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేస్తూ తమ నిరసనను వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా గొంగిడి సునీత అంబేద్కర్ విగ్రహానికి వినతి పత్రం అందజేశారు. అనంతరం ఆమె మాట్లాడుతూ.. రేవంత్ రెడ్డి నేతృత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వం కేవలం రాజకీయ కక్ష సాధింపు చర్యల్లో భాగంగానే కేసీఆర్ ని ఇబ్బందులకు గురి చేస్తోందని మండిపడ్డారు. ప్రజా క్షేమాన్ని విస్మరించి, ప్రతిపక్ష నాయకులను లక్ష్యంగా చేసుకోవడం ప్రజాస్వామ్య విరుద్ధమని ఆమె పేర్కొన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి, కాంగ్రెస్ సర్కార్‌కు సద్బుద్ధి ప్రసాదించాలని కోరుతూ అంబేద్కర్ విగ్రహాన్నికి విన్నవించినట్లు ఆమె తెలిపారు. తెలంగాణ రాష్ట్ర అభివృద్ధికి అహర్నిశలు కృషి చేసిన నాయకుడిపై ఇలాంటి అక్రమ విచారణలు చేయడం సరికాదని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ ముఖ్య నాయకులు, కార్యకర్తలు మరియు అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొని కాంగ్రెస్ ప్రభుత్వ మొండి వైఖరిని ఎండగట్టారు.

## హుస్సేన్ సాగర్‌లో ముగిసిన 'అస్మిత' మహిళా కయాకింగ్ & కెనోయింగ్ సిటీ లీగ్








ఇది కద నిజం,హైదరాబాద్: తెలంగాణ కయాకింగ్ మరియు కెనోయింగ్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన 'తెలంగాణ అస్మిత' మహిళా కయాకింగ్ మరియు కెనోయింగ్ సిటీ లీగ్ పోటీలు ఆదివారంతో విజయవంతంగా ముగిశాయి. హైదరాబాద్‌లోని హుస్సేన్ సాగర్ తీరాన గల 'శాట్' వాటర్ స్పోర్ట్స్ ట్రైనింగ్ సెంటర్‌లో జనవరి 31 నుండి ఫిబ్రవరి 1 వరకు ఈ పోటీలు జరిగాయి. ఈ క్రీడా సంబరంలో వివిధ ప్రాంతాల నుండి సుమారు 70 మంది సబ్-జూనియర్ బాలికలు ఉత్సాహంగా పాల్గొని తమ ప్రతిభను చాటుకున్నారు. తెలంగాణ కయాకింగ్ మరియు కెనోయింగ్ అసోసియేషన్ అధ్యక్షులు వేణుగోపాల చారి, సెక్రటరీ రామకృష్ణ పర్యవేక్షణలో జరిగిన ఈ పోటీలలో క్రీడాకారిణులు 500 మీటర్లు మరియు 200 మీటర్ల విభాగాలలో పోటీ పడ్డారు. ముఖ్యంగా కయాకింగ్ సింగిల్, కెనో సింగిల్, కయాకింగ్ డబుల్ మరియు కెనో డబుల్ ఈవెంట్లలో బాలికలు ప్రదర్శించిన నైపుణ్యం ప్రేక్షకులను ఆకట్టుకుంది. వాటర్ స్పోర్ట్స్ పట్ల మహిళా క్రీడాకారుల్లో ఆసక్తిని పెంచడమే లక్ష్యంగా ఈ లీగ్ నిర్వహించబడింది. ముగింపు వేడుకలకు గిరిజన సంక్షేమ క్రీడా అధికారి , గిరిజన సంక్షేమ వాటర్ స్పోర్ట్స్ అకాడమీ పాఠశాల ప్రిన్సిపాల్ మరియు వర్ధన్ అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు విజేతలకు బహుమతులు అందజేస్తూ.. గ్రామీణ మరియు గిరిజన ప్రాంతాల క్రీడాకారిణులు వాటర్ స్పోర్ట్స్‌లో జాతీయ స్థాయికి ఎదగాలని ఆకాంక్షించారు. మహిళా క్రీడాకారులకు ఇలాంటి వేదికలు కల్పించడం ద్వారా ఒలింపిక్ క్రీడల్లో తెలంగాణ సత్తా చాటే అవకాశం ఉంటుందని నిర్వాహకులు పేర్కొన్నారు.

## గండిపేట చెరువులో గుర్తుతెలియని మృతదేహం లభ్యం


**● నార్సింగి పోలీసుల దర్యాప్తు**




ఇది కద నిజం, నార్సింగి: నార్సింగి పోలీస్ స్టేషన్ పరిధిలోని ఖానాపూర్ నుంచి శంకరపల్లి వెళ్లే మార్గంలో గల గండిపేట చెరువులో ఓ గుర్తుతెలియని మగ వ్యక్తి మృతదేహం లభ్యమైంది. సుమారు 50 నుండి 60 సంవత్సరాల వయస్సు గల వ్యక్తి మృతదేహం, మార్గమధ్యంలోని 'HAW tea' కి ఎదురుగా ఉన్న ఫామ్‌హౌస్ వెనుక వైపు చెరువులో తేలుతూ కనిపించింది. స్థానికుల సమాచారంతో పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని మృతదేహాన్ని వెలికితీశారు. పోలీసుల ప్రాథమిక అంచనా ప్రకారం, సదరు వ్యక్తి ప్రమాదవశాత్తూ కాలుజారి పడి ఉండవచ్చు లేదా గాలి తీవ్రతకు మృతదేహం మరెక్కడైనా పడి ఇక్కడికి కొట్టుకొచ్చి ఉండవచ్చు అని భావిస్తున్నారు. మృతదేహానికి శవ పంచనామా నిర్వహించిన అనంతరం, పోస్ట్‌మార్టం నిమిత్తం ఉస్మానియా ఆస్పత్రి మార్చురీకి తరలించారు. మృతి చెందిన వ్యక్తి తెల్లటి షర్ట్ మరియు నీలం రంగు లోయర్ ప్యాంట్ ధరించి ఉన్నాడు. ఎవరైనా ఇట్టి వ్యక్తికి సంబంధించిన సమాచారం తెలిసినా లేదా ఎవరైనా గుర్తుపట్టినా వెంటనే నార్సింగి పోలీసులకు కింది నంబర్ల ద్వారా సమాచారం అందించాలని స్టేషన్ హౌస్ ఆఫీసర్ (SHO) కోరారు. పోలీసులను సంప్రదించాల్సిన ఫోన్ నంబర్లు: 8712568341, 8712663119

## వికారాబాద్ జిల్లా వ్యాప్తంగా ఫిబ్రవరి 28 వరకు "30 పోలీస్ యాక్ట్" అమలు

**జిల్లా ఎస్పీ శ్రీమతి స్నేహ మెహ్రా, IPS**



ఇది కద నిజం, వికారాబాద్:వికారాబాద్ జిల్లాలో శాంతిభద్రతల పరిరక్షణను దృష్టిలో ఉంచుకుని, ఈ నెల (ఫిబ్రవరి) 1వ తేదీ నుండి 28వ తేదీ వరకు జిల్లా వ్యాప్తంగా 30 పోలీస్ యాక్ట్ అమల్లో ఉంటుందని జిల్లా ఎస్పీ స్నేహ మెహ్రా, IPS ప్రకటించారు. ప్రజా జీవనానికి ఎటువంటి ఆటంకం కలగకుండా, అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా ముందస్తు జాగ్రత్తగా ఈ నిర్ణయం తీసుకున్నట్లు ఆమె వెల్లడించారు. ఈ చట్టం అమల్లో ఉన్న సమయంలో జిల్లా పరిధిలో పోలీసు అధికారుల ముందస్తు అనుమతి లేకుండా ఎటువంటి ధర్నాలు, రాస్తారోకోలు, బహిరంగ సభలు, ర్యాలీలు, ఊరేగింపులు లేదా ప్రజలు గుంపులుగా చేరే కార్యక్రమాలు నిర్వహించడం పూర్తిగా నిషేధమని స్పష్టం చేశారు. ఎస్పీ మాట్లాడుతూ, పండుగలు లేదా రాజకీయ సభల పేరుతో నిర్వహించే ఏ కార్యక్రమమైనా సరే, నిర్వాహకులు కనీసం వారం రోజుల ముందుగా సంబంధిత పోలీసు అధికారులకు దరఖాస్తు చేసుకుని లిఖితపూర్వక అనుమతి పొందాలని సూచించారు.

## ఎక్సైజ్ కానిస్టేబుల్ సౌమ్య కుటుంబానికి రూ.కోటి ఆర్థిక సాయం




ఎక్సైజ్ కానిస్టేబుల్ గాజుల సౌమ్య (25) కుటుంబానికి తెలంగాణ ప్రభుత్వం ఆర్థిక సాయం ప్రకటించింది. రూ.కోటి నగదు, ఆమె కుటుంబంలో ఒకరికి ప్రభుత్వ ఉద్యోగం ఇవ్వనున్నట్లు మంత్రి జూపల్లి కృష్ణారావు తెలిపారు. విధి నిర్వహణలో సౌమ్య ప్రాణాలు కోల్పోవడం బాధాకరమని.. ఆమె కుటుంబానికి ప్రభుత్వం అన్ని విధాలుగా అండగా ఉంటుందన్నారు. ఎక్సైజ్ విధి నిర్వహణలో ఉన్న పోలీసులకు ఆయుధాలు సమకూర్చుతామని చెప్పారు.

నిజామాబాద్‌లో జనవరి 23న అక్రమంగా గంజాయి తరలిస్తున్న ముఠాను పట్టుకునేందుకు ప్రాణాల్ని సైతం లెక్కచేయకుండా సౌమ్య ప్రయత్నించారు. ఈ క్రమంలో అక్రమ రవాణాదారులు ఆమెను వాహనంతో ఢీకొట్టారు. ఈ క్రమంలో తీవ్రగాయాలు కావడంతో హైదరాబాద్ నిమ్స్‌లో సౌమ్యకు చికిత్స అందించారు. అక్కడ చికిత్స పొందుతూ ఆమె శనివారం రాత్రి మృతిచెందారు.

# వికసిత్ భారత్ దిశగా కేంద్ర బడ్జెట్

- బీజేపీ జిల్లా కౌన్సిల్ మెంబర్ సాబాద విజయ్ కుమార్
- ఏప్రిల్ 1 నుండి కొత్త ఆదాయపు పన్ను చట్టం అమలు
- వైద్యం, చదువుపై TDS 5% నుండి 2%కి తగ్గింపు
- హైదరాబాద్ - బెంగళూరు, చెన్నైలకు హైస్పీడ్ రైలు కారిడార్లు
- మొబైల్ ఫోన్లు, బ్యాటరీలు, మందుల ధరలు తగ్గింపు
- ఐటీ రిటర్న్స్ గడువు మార్చి 31 వరకు పెంపు
- పన్ను వివాదాల్లో జైలు శిక్షల తీవ్రత తగ్గింపు



ఇది కద నిజం,రంగారెడ్డి: ప్రధానమంత్రి నరేంద్ర మోడీ నాయకత్వంలో కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ ప్రవేశపెట్టిన బడ్జెట్ 140 కోట్ల మంది భారతీయుల ఆశలను ప్రతిబింబించే చారిత్రాత్మక బడ్జెట్ అని రంగారెడ్డి జిల్లా బీజేపీ కౌన్సిల్ మెంబర్, జిల్లా మన్ కీ బాత్ కో-కన్వీనర్ సాబాద విజయ్ కుమార్ కొనియాడారు. దేశాన్ని 'వికసిత్ భారత్' దిశగా నడిపించేందుకు ఈ బడ్జెట్ ఒక బలమైన పునాది అని ఆయన అభివర్ణించారు. సామాన్యులకు సైతం అర్థమయ్యేలా ఆదాయపు పన్ను విధానాన్ని సరళతరం చేయడం పట్ల ఆయన హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఏప్రిల్ 1 నుంచి అమల్లోకి రానున్న కొత్త ఇన్కమ్ టాక్స్ చట్టం ద్వారా రిటర్న్లు దాఖలు చేయడం సులభతరం అవుతుందని తెలిపారు. ముఖ్యంగా విద్య, వైద్యంపై టీడీఎస్ (TDS)ను 5 శాతం నుంచి 2 శాతానికి తగ్గించడం మధ్యతరగతి ప్రజలకు పెద్ద ఊరటనిస్తుందని పేర్కొన్నారు. మ్యాన్ పవర్ సరఫరా చేసే సంస్థలపై పన్నును ఒకటి లేదా రెండు శాతానికి పరిమితం చేయడం, సవరించిన పన్ను రిటర్నుల గడువును మార్చి 31 వరకు పొడిగించడం వంటి నిర్ణయాలు పన్ను చెల్లింపుదారులకు ఎంతో మేలు చేస్తాయన్నారు. రవాణా రంగంలో విప్లవాత్మక మార్పులకు శ్రీకారం చుడుతూ హైదరాబాద్-బెంగళూరు, హైదరాబాద్-చెన్నై, పూణే-హైదరాబాద్ వంటి కీలక నగరాల మధ్య హైస్పీడ్ రైలు కారిడార్లను ప్రకటించడం పట్ల ధన్యవాదాలు తెలిపారు. మొబైల్ ఫోన్లు, ఎలక్ట్రానిక్ బ్యాటరీలు మరియు ఔషధాల ధరలు తగ్గనుండటం సామాన్యులకు శుభవార్త అని ఆయన అన్నారు. ఆర్థిక నేరాలకు సంబంధించి శిక్షల తీవ్రతను తగ్గించడం, జరిమానా చెల్లిస్తే జైలు శిక్ష నుంచి మినహాయింపు ఇవ్వడం వంటి సంస్కరణలు పారిశ్రామిక రంగానికి భరోసానిస్తాయని సాబాద విజయ్ కుమార్ స్పష్టం చేశారు. అన్ని వర్గాల వారికి మేలు చేకూర్చే బడ్జెట్‌ను అందించిన కేంద్ర ప్రభుత్వానికి ఆయన కృతజ్ఞతలు తెలిపారు.

# స్వార్థ రాజకీయాలే చంద్రబాబు ఏజెండా

- వైసిపి అధికార ప్రతినిధి ఆరె శ్యామల ధ్వజం



ఇది కద నిజం,అమరావతి: ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కేవలం స్వార్థ రాజకీయాల కోసమే పనిచేస్తున్నారని, వైఎస్సార్‌సీపీపై బురద చల్లడమే ఆయన నిత్యకృత్యంగా మారిందని ఆ పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి ఆరె శ్యామల తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. ఆదివారం ఆమె ఒక వీడియో సందేశాన్ని విడుదల చేస్తూ, రాష్ట్రంలో ప్రస్తుత పరిస్థితులపై కూటమి ప్రభుత్వంపై విమర్శలు గుప్పించారు. రాష్ట్రంలో అసలు ప్రజాస్వామ్యం ఉందా అనే అనుమానం కలుగుతోందని ఆరె శ్యామల ఆవేదన వ్యక్తం చేశారు. పోలీసుల సమక్షంలోనే అసాంఘిక శక్తులు విచక్షణారహితంగా మారణాయుధాలతో దాడులకు తెగబడుతున్నారని, అడ్డుకోవాల్సిన పోలీసులు ప్రేక్షక పాత్ర పోషించడం విస్మయానికి గురిచేస్తోందని మండిపడ్డారు. అధికారం ఉందని ఇష్టానుసారంగా దాడులు చేస్తే, భవిష్యత్తులో ప్రజలే కూటమి నాయకులకు తగిన బుద్ధి చెబుతారని ఆమె హెచ్చరించారు. తిరుమల లడ్డూ విషయంలో చంద్రబాబు ప్రభుత్వం అనవసరపు డ్రామాకు తెరలేపిందని ఆమె విమర్శించారు. లడ్డూలో ఎలాంటి కల్తీ జరగలేదని నివేదికలు రావడంతో ఇప్పుడు చంద్రబాబు, లోకేష్, పవన్ కల్యాణ్ ఏం సమాధానం చెబుతారని ప్రశ్నించారు. ఈ విషయంలో నిజాలు బయటకు రావడంతో వారు తీవ్ర అయోమయంలో ఉన్నారని ఎద్దేవా చేశారు. కేవలం రాజకీయ లబ్ధి కోసమే పవిత్రమైన తిరుమల ప్రసాదాన్ని వివాదాల్లోకి లాగడం శోచనీయమని ఆమె పేర్కొన్నారు.

# రాజేంద్రనగర్‌లో బిఎస్పిలోకి భారీ చేరికలు

- నియోజకవర్గ ప్రెసిడెంట్‌గా తల్వార్ నర్సింగ్ నియామకం



ఇది కద నిజం, రాజేంద్రనగర్: రాజేంద్రనగర్ నియోజకవర్గంలో రాజకీయ సమీకరణాలు వేగంగా మారుతున్నాయి. ఈరోజు టప్పు కృష్ణ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన భారీ బహిరంగ కార్యక్రమంలో టీఆర్ఎస్ , బీజేపీ, మరియు కాంగ్రెస్ పార్టీలకు చెందిన వందలాది మంది కార్యకర్తలు బిఎస్పి పార్టీలో చేరారు. పార్టీ సిద్ధాంతాలు మరియు బహుజన రాజ్య స్థాపన లక్ష్యంగా వివిధ పార్టీల నుండి తరలివచ్చిన నాయకులకు టప్పు కృష్ణ నీలి కండువాలు కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. ఈ చేరికల్లో భాగంగా రాంబాగ్ ప్రాంతానికి చెందిన కీలక నేత తల్వార్ నర్సింగ్ తన అనుచరులతో కలిసి బిఎస్పిలో చేరడం చర్చనీయాంశంగా మారింది. ఆయన పార్టీ పట్ల చూపిస్తున్న ఉత్సాహాన్ని, నియోజకవర్గంలో ఆయనకున్న పట్టును గుర్తించిన బిఎస్పి నాయకత్వం, వెంటనే ఆయనను రాజేంద్రనగర్ బిఎస్పి ప్రెసిడెంట్‌గా నియమిస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. ఈ నియామకం పట్ల కార్యకర్తలు హర్షం వ్యక్తం చేస్తూ నినాదాలు చేశారు. ఈ సందర్భంగా తల్వార్ నర్సింగ్ మాట్లాడుతూ రాజేంద్రనగర్ నియోజకవర్గంలో బహుజన నినాదాన్ని ఇంటింటికీ తీసుకెళ్తానని స్పష్టం చేశారు. “ఇతర పార్టీలు కేవలం ఓట్ల రాజకీయాలకే పరిమితమయ్యాయని, సామాజిక న్యాయం కేవలం బిఎస్పి ద్వారానే సాధ్యమని“ ఆయన అన్నారు. తనపై నమ్మకంతో ప్రెసిడెంట్ బాధ్యతలు అప్పగించినందుకు కృతజ్ఞతలు తెలుపుతూ, నియోజకవర్గంలో పార్టీ విజయానికి అహర్నిశలు కృషి చేస్తానని ఆయన హామీ ఇచ్చారు.

# 8 మంది బీజేపీ ఎంపీలను గెలిపించినా తెలంగాణకు తీరని అన్యాయం

- 12వ బడ్జెట్ లోనూ తెలంగాణ కు గుండు సున్నానే
- 12 ఏళ్లుగా తెలంగాణ ప్రజలను మోసం చేస్తున్న బీజేపీ సర్కార్
- విభజన హామీలు సహా తెలంగాణకు రావాల్సిన నిధులపై కిక్కురుమనని ఆర్థిక మంత్రి
- మోడీ నిత్యం వల్లవేసే కో-ఆపరేటివ్ ఫెడరలిజం అంటే ఇదేనా?
- కేంద్ర బడ్జెట్ పై తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత

ఇది కద నిజం, హైదరాబాద్: వరుసగా 12వ ఏడాది కేంద్రంలోని బీజేపీ సర్కారు తెలంగాణకు గుండు సున్నానే దక్కిందని తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత ఒక ప్రకటనలో మండిపడ్డారు. కేంద్ర బడ్జెట్ పై ఎక్స్ వేదిక స్పందించారు. పన్నేండేళ్లుగా తెలంగాణను మోసం చేయటం బీజేపీకి అలవాటుగా మారిందని మండిపడ్డారు. కేంద్ర బడ్జెట్ లో తెలంగాణకు జరిగిన అన్యాయంపై ఆమె ట్వీట్ చేశారు. కో-ఆపరేటివ్ ఫెడరలిజం అంటూ ప్రధాని మోడీ నిత్యం చెబుతుంటారు కానీ ఆచరణలో మాత్రం పూర్తి విరుద్ధంగా వ్యవహరిస్తున్నారని మండిపడ్డారు. విభజన హామీలు సహా తెలంగాణ ప్రాజెక్ట్ లకు రావాల్సిన నిధులన్నింటినీ పెండింగ్ లో పెట్టారని విచారం వ్యక్తం చేశారు. స్థిరత్వం, క్రమశిక్షణ, వృద్ధి అంటూ నినాదాలు చెప్పే బీజేపీ పెద్దలు ఎందుకు తెలంగాణ విషయంలో వివక్ష చూపుతున్నారో చెప్పాలని ప్రశ్నించారు.

8 మంది ఎంపీలను ఇస్తే తిరిగి ఇచ్చింది గుండుసున్నా.



తెలంగాణ నుంచి బీజేపీకి 8 మంది ఎంపీలను ఇస్తే రాష్ట్రానికి మాత్రం గుండుసున్నా ఇచ్చారని మండిపడ్డారు. రాష్ట్రానికి నిధులు రావాల్సిన దానికి బదులు పెండింగ్ ఫైల్స్ వస్తున్నాయన్నారు. 34 వేల 367 కోట్ల తో చేపట్టాల్సిన రీజినల్ రింగ్ రోడ్, హైవేలు, రేడియల్ రోడ్లకు నిధులు నిలిచిపోయాయని ఆవేదన వ్యక్తం చేశారు. మెట్రో ఫేజ్ 2 విస్తరణకు ఇవ్వాల్సిన 50 శాతం నిధులు ఇవ్వలేదన్నారు. కొత్త రైల్వే లైన్స్ కు క్లియరెన్స్ లు ఇవ్వకపోగా, వరంగల్ కోచ్ ఫ్యాక్టరీని అటకెక్కించారని మండిపడ్డారు. తెలంగాణకు దక్కాల్సిన ఐఐఎం, 16 నవోదయ విద్యాలయాలు, 9 కేంద్రీయ విద్యాలయాలను ఇవ్వటం లేదన్నారు. విభజన చట్టం హామీలైన బయ్యారం ఉక్కు ఫ్యాక్టరీని పట్టించుకోవటం లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. అదే విధంగా పారిశ్రామిక ప్రోత్సహకాలు ఏమీ ఇవ్వలేదన్నారు. ఇలా చెప్పుకుంటే పోతే తెలంగాణకు బీజేపీ చేసిన అన్యాయాల జాబితా చాంతాడంతా ఉందన్నారు. ప్రధాని మోడీ చెప్పే కో ఆపరేటివ్ ఫెడరలిజం అంటే తెలంగాణ ప్రయోజనాలను కాలరాయమటేనా అని ప్రశ్నించారు.

# వరల్డ్ నెంబర్ వన్ సబలెంకకు షాక్..

స్పోర్ట్స్ న్యూస్, 01 ఫిబ్రవరి (ఇది కద నిజం): టెన్నిస్ స్టార్ ఎలీనా ర్యాబకీనా చరిత్ర సృష్టించింది. తన కెరీర్‌లో తొలి ఆస్ట్రేలియన్ ఓపెన్ టైటిల్ గెలుచుకుంది. మూడేళ్ల క్రితం మెల్‌బోర్న్‌లోని ఇదే స్టేడియంలో ఫైనల్‌లో తనను ఓడించిన వరల్డ్ నెంబవర్ వన్ అరీనా సబలెంకపై ప్రతీకారం తీర్చుకుంది. శనివారం రాత్రి ఉత్కంఠభరితంగా సాగిన మ్యాచులో చిట్టచివరకు సబలెంకను ఓడించి, తొలి ఆస్ట్రేలియన్ గ్రాండ్‌స్లామ్‌ను తన ఖాతాలో వేసుకుందీ కజకస్తాన్ టెన్నిస్ స్టార్. మూడేళ్ల క్రితం తొలి రౌండ్ ఓడినా ఆ తర్వాత రెండు రౌండ్స్‌లో విజయం సాధించి ట్రోఫీ ఎగరేసుకుపోయిన సబలెంక.. ఈసారి కూడా మ్యాచ్‌ను అదే మాదిరి ప్రారంభించింది. తొలి రౌండ్‌లో 6-4తో ర్యాబకీనా విజయం సాధించింది.అయితే రెండో రౌండ్లో పుంజుకున్న సబలెంక 6-4తో నెగ్గింది. నిర్ణయాత్మక మూడో రౌండ్‌లో ఇద్దరు ప్లేయర్లు నువ్వా నేనా అన్నట్లు పోరాడారు. మూడేళ్ల క్రితం చేసిన తప్పిదాలను రిపీట్ చేయని ర్యాబకీనా 6-4తో పైచేయి సాధించి టైటిల్ గెలుచుకుంది. పవర్‌ఫుల్ సర్వ్‌లకు పేరొందిన ర్యాబకీనా.. ఈ టోర్నీలో 47 ఏస్‌లు సంధించింది. ఫైనల్‌లో కూడా అద్భుతమైన ఏస్‌తో విజయం సాధించింది. వింబుల్డన్ 2022 తర్వాత ర్యాబకీనా నెగ్గిన రెండో గ్రాండ్‌స్లామ్ ఇదే కావడం గమనార్హం. గతేడాది కూడా ఫైనల్ చేరిన సబలెంక.. అప్పుడు మాడిసన్ కీస్ చేతిలో ఓటమిపాలైంది. ఇప్పుడు ర్యాబకీనా ముందు



# హైజంప్‌లో శంకర్‌కు గోల్డ్ మెడల్..



స్పోర్ట్స్ న్యూస్, 01 ఫిబ్రవరి (ఇది కద నిజం): ఒలింపిక్ మెడలిస్టుకు భారత హైజంపర్ తేజస్విన్ శంకర్ షాకిచ్చాడు. ఒలింపిక్స్‌తోపాటు వరల్డ్ ఇండోర్ ఛాంపియన్‌షిప్‌లో సిల్వర్ మెడల్స్ నెగ్గిన షెల్బీ మెక్‌ఈవెన్‌ను డిలాస్ డాడ్స్ ఇన్విటేషనల్ 2026 టోర్నీలో శంకర్ ఓడించాడు. కన్సాస్‌లోని మాన్‌హాటన్ వేదికగా జరిగిన ఈ టోర్నీలో 27 ఏళ్ల శంకర్ 2.26 మీటర్లతో గోల్డ్ మెడల్ కొట్టాడు. షెల్బీ 2.22 మీటర్లతో రెండో స్థానానికే పరిమితమయ్యాడు. మరో అమెరికన్ డెవిన్ లూడర్‌మిల్క్ కూడా 2.22 మీటర్లతో మూడో స్థానాన్ని కైవసం చేసుకున్నాడు. గత మూడేళ్లలో శంకర్ బెస్ట్ జంప్ కూడా ఇదే కావడం గమనార్హం. 2023 ఇండోర్ గ్రాండ్ ప్రిక్స్‌లో కూడా శంకర్ 2.26 మీటర్ల జంప్‌తో ఆకట్టుకున్నాడు. కామన్‌వెల్త్ గేమ్స్‌లో కాంస్య పతకంతో మెరిసిన శంకర్.. తొలి ప్రయత్నంలో 2.05 మీటర్లు జంప్ చేశాడు. ఆ తర్వాత వరుసగా 2.10 మీ, 2.14 మీ, 2.18 మీ, 2.22 మీటర్ల జంప్స్ చేశాడు. చివరి ప్రయత్నంలో 2.26 మీటర్ల జంప్‌తో అగ్రస్థానం సాధించాడు. కాగా, 2018లో 2.29 మీటర్ల జంప్‌తో శంకర్ జాతీయ స్థాయిలో రికార్డు నెలకొల్పాడు. ఆ తర్వాత పలుమార్లు 2.30 మీటర్లు జంప్ కోసం ప్రయత్నించినా విఫలమయ్యాడు.